తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

హైదరాబాద్ - రంగారెడ్డి

మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్

గురువారం

11 జులై 2024

పేజీలు : 08

Follow :






# ఫీర్జాదిగూడ హస్తగతం!

## కాంగ్రెస్ వశం కానున్న పీర్జాదిగూడ

### బిఆర్ఎస్‌కు గుడ్‌బై చెప్పిన మరో 15 మంది కార్పోరేటర్లు



**ఫిర్జాదిగూడ, జూలై 10 (జనం సాక్షి) :**

మాజీ మంత్రి మల్లారెడ్డికి మరో భారీ షాక్ తగిలింది. ఫిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్‌లో 15 మంది కార్పొరేటర్లు బీఆర్ఎస్‌ను వీడారు. దీంతో ఫిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్‌లో కాంగ్రెస్ బలం మరింత పెరిగింది. త్వరలోనే ఫిర్జాది గూడ కార్పొరేషన్ హస్తగతం కానుంది. అయితే, ఈ 15 మంది కార్పొరేటర్లతో డిప్యూటీ మేయర్ శివకుమార్ ఆధ్వర్యంలో గోవాలో క్యాంప్ రాజకీయం నడుపుతున్నారు. మొన్న జవహర్ నగర్, నిన్న బోడుప్పల్ కాంగ్రెస్ కైవసం అయ్యాయి. అదే బాటలో ఫిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కూడా హస్తగతం కానుంది. మరోవైపు పార్టీ మారుతున్న కార్పొరేటర్లను మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి నిలువరించలేకపోయారు. వారిని అడ్డుకోలేక చేతులెత్తేశారు. ఈ వ్యవహారంలోనే మంగళవారం నాడు జరిగిన ఫిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ మీటింగ్‌లో రసాభాస చోటు చేసుకుంది. తమ పార్టీకి చెందిన కార్పొరేటర్లను కిడ్నాప్ చేశారని.. బలవంతంగా, బెదిరింపులకు పాల్పడి కాంగ్రెస్‌లో చేర్చుకుంటున్నారంటూ బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. ఇదిలా ఉండగా.. ఎమ్మెల్యేలే పార్టీలు మారుతున్న వేళ కార్పొరేటర్లు సైతం తామెంత అనుకుంటూ బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరుతున్నారు. ఇక్కడ మరో ప్రచారం కూడా జరుగుతోంది. గత కొంత కాలంగా ఎమ్మెల్యే మల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరుతారనే ప్రచారం జరిగింది. ఇటీవలి కాలంలో ఈ ప్రచారం మరింత ఊపందుకుంది. ఈ తరుణంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన 15 మంది కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీలో చేరడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మల్లారెడ్డే వెనుక ఉండి ఇదంతా నడిపిస్తున్నారా? అనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి.

# హత్యాయత్నం కేసు... నిందితుడికి యావజ్జీవ ఖైదు

- రెండు వేల జరిమానా
- తీర్పు వెల్లడించిన న్యాయమూర్తి
- వికారాబాద్ ఎస్పీ నారాయణరెడ్డి వెల్లడి



**వికారాబాద్ జిల్లా జులై 10 బ్యూరో (జనం సాక్షి):**

హత్యాయత్నం కేసులో నిందితునికి జీవిత ఖైదు పడినట్లు వికారాబాద్ జిల్లా ఎస్పీ.నారాయణ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు 2013 సంవత్సరం లో యాలాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన హత్యాయత్నం నేరం లో ఇద్దరు నిందితులకు ఈ రోజు పది సంవత్సరాల జైలు శిక్ష మరియు 2000 రూపాయల జరిమానా విదిస్తూ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి శ్రీ డాక్టర్ సున్నం శ్రీనివాస్ రెడ్డి గ తీర్పు ఇవ్వడం జరిగింది అని జిల్లా ఎస్పీ .నారాయణ రెడ్డి తెలిపినారు. అట్టి కేసుకు సంబందించిన వివరాలు క్రింది విదంగా ఉన్నాయి.

2013 సంవత్సరం లో గిరిజాపూర్ గ్రామం , యాలాల్ మండలంలో తమ పాలివారు వాళ్ళ బోరింగ్ లో నీళ్ళు తక్కువ అవుతాయి అని పొలం దగ్గర బోరింగ్ వేయుటకు బోరుమోటారు రానిస్తలేదు మరియు బోరింగ్ వేయనిస్తలేదు అని మనసులో పెట్టుకొని నిందితులు ఏ1)మైలారం చిన్న అంబ్రాప్ప తండ్రి పెద్ద హనుమంతు , వయస్సు:(35 ) ఏ2)మైలారం పెద్ద వెంకటప్పా తండ్రి పెద్ద హనుమంతు,(30 ) బాధితుడు మైలారం వెంకటప్పా తండ్రి చిన్న హనుమంతుమరియు వారి కుటుంబ సభ్యులతో పలుమార్లు గొడవపడటం జరిగింది. తేది29.05.2013 రోజున తెల్లరు జమునా 4.00 గంటలకు బోరింగ్ వేయుటకు బోరు మోటారును నిందితులు పొలం దగ్గరకు తీసుకొని వచ్చినారు అని తెలసి భాదితుడు మైలారం వెంకటప్పా తండ్రి చిన్న హనుమంతు వెళ్ళగా ఇతనిని చంపివేయాలని నిందితులు కట్టెలతో కొట్టగా రక్తగాయలు అయినాయి. భాదితునికి చికిత్స కొరకు తాండూర్ గవర్నమెంట్ హాస్పిటల్ కు తరలించగా మెరుగైన చికిత్స కొరకు అక్కడి నుండి హైదరాబాద్ కి తీసుకొని పోవడం జరిగింది అని భాదితుని తమ్ముడి మైలారం విజయ్ తండ్రి మైలారం చిన్న హనుమంతు నుండి ఫిర్యాదురాగా అప్పటి యాలాల్ ఎస్ఐ పి.నాగరాజు కేసునమోదు చేయడం జరిగింది. అనంతరం అప్పటి కరణ్ కోట్ సిఐ ఎం.రవి కేసును దర్యాప్తు చేసి కోర్ట్ నందు ఛార్జ షీట్ ను సమర్పించగా వాదోపవాదనలు విన్న డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి డాక్టర్ సున్నం శ్రీనివాస్ రెడ్డి ఈ రోజు నిందితులు ఏ1)మైలారం చిన్న అంబ్రాప్ప తండ్రి పెద్ద హనుమంతు (35) ఏ2)మైలారం పెద్ద వెంకటప్పా తండ్రి పెద్ద హనుమంతు, ( 30) పది సంవత్సరాల జైలు శిక్ష మరియు 2000 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు ఇవ్వడం జరిగింది అని జిల్లా ఎస్పీ తెలిపినారు.ఇట్టి కేసులో నిందితునికి శిక్ష పడే విదంగా పని చేసిన మొదటి ఐఓలు అప్పటి యాలాల్ ఎస్సై నాగరాజ్ రెండవ ఐఓ అప్పటి కరణ్ కోట్ సిఐ ఎం.రవి గారు, ప్రస్తుత ఎస్ ఐ శంకర్ , ప్రస్తుత సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్.అశోక్ , అదనపు పీపీ లు.నారాయణ్ గౌడ్, వి. రవి కుమార్, సీడీవో లు జి.శ్రీశైలం, బ్రీఫింగ్ ఆఫీసర్ లు బి.వీరన్న, గత కరణ్ కోట్ ఇన్స్పెక్టర్ ఎం.రాంబాబు గార్లులను జిల్లా ఎస్పీ అభినందించడం జరిగింది.

# కార్మికుల కనీస వేతనం 26వేలకు పెంచాలి





- ఉద్యోగ భద్రత కల్పించి.. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుకరించడం మానుకోవాలి.
- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే శ్రీనివాస్.

**తాండూరు జులై 10(జనంసాక్షి) :** కార్మికుల కనీస వేతనం రూ. 26వేలకు పెంచాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం తాండూర్ నియోజకవర్గం ఆధ్వర్యంలో కార్మిక కర్షక వ్యతిరేక విధానాలకు నిరసనగా తాండూర్ మండలం ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భం గా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగ సంస్థల అన్నిటినీ ప్రైవేటుకరించడం వల్ల తీవ్రంగా ప్రజలకు నిరుద్యోగులకు కార్మికులకు అన్యాయం చేస్తుంది అని అన్నారు. పెట్టుబడిదారులకు కార్పొరేట్లకు ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలని కట్టబెట్టడం వల్ల భవిష్యత్తులో ప్రజలకు నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుకరించడం ఆపాలని కార్మికుల కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలన్నారు.

కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని ఆశ వర్కర్స్ పరీక్షను రద్దు చేయాలని అంగన్వాడి ఆశ వర్కర్స్ గ్రామపంచాయతీ వర్కర్స్ మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం ఉద్యోగ భద్రత గుర్తింపు కార్డులు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు గ్రామపంచాయతీ కార్మికులకు జీవో 51 ని సవర్ణ చేసి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని సింగరేణి బొగ్గు బ్లాక్ ప్రైవేటీకరించడం ఆపివేయాలని హమాలి ట్రాన్స్పోర్ట్ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని రిటర్మెంట్ బెనిఫిట్స్ కార్మికులంద రికీ ఐదు లక్షల రూపాయలు కల్పించాలని రాష్ట్రంలో కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఏడు నెలల పెండింగ్ జీతాలు గ్రామపంచాయతీ కార్మికులకు చెల్లించాలని ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బుగ్గప్ప , అంగన్వాడీ టీచర్స్ ,ఆశ వర్కర్స్, గ్రామపంచాయతీ వర్కర్స్, సిఐటియు నాయకులు సురేష్, బేబీ జయంతి ,రాజమణి, లక్ష్మీ, శ్రీదేవి, భాగ్యలక్ష్మి, శశికళ, రామంజమ్మ, శోభ, శ్యామలమ్మ, షబ్బీర్ ,భీమయ్య ,నర్సింలు, అంబరప్ప, రాములు, వెంకట్ రాములు, శాంతమ్మ, హరీష్ పాల్గొన్నారు.



**మొయినాబాద్ :** మలక్పేటలోని వికలాంగుల కార్యాలయంలో దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్‌గా ముత్తినేని వీరయ్య ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం స్టేట్ జనరల్ సెక్రెటరీ వి.నరసింహ చారి, రంగారెడ్డి జిల్లా వికలాంగుల విభాగము అధ్యక్షుడు ఎం. సురేష్ జిల్లా నాయకులు కే. నరసింహ చారి, ఈ జ్ఞానేశ్వర్ ,శివ,పరమేష్ గౌడ్ శేఖర్ రెడ్డి, జంగయ్య, దామోదర్ రెడ్డి పాల్గొన్నారు.

## చోరీ సొత్తు రికవరీ

రాజేంద్రనగర్ జూలై 10 (జనం సాక్షి)
నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ గంధం గూడ ప్రాంతవాసి రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రవిబాబు ఇంట్లో జరిగిన భారీ చోరీ కేసును చేదించిన నార్సింగి పోలీసులు. నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు అతడి వద్ద నుండి చోరీ చేసిన బంగారు ఆభరణాలను ఇతర విలువైన వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ఫిర్యాదుదారుడు తన కుటుంబంతో కలిసి వారి పర్సనల్ పని మీద విజయవాడ వెళ్లి ఇంటికి తిరిగి వచ్చేసరికి జులై 9 న ఇంట్లోకి ప్రవేశించి అల్మారా పగులగొట్టి బంగారు ఆభరణాలు, రూ. 1 కోటి గల్లంతైంది. ఈ విషయమై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తుండగా ఘటనా స్థలం నుంచి సేకరించిన వేలిముద్రలు పరిశీలించగా గంధంగూడలోని ఆర్‌జీకేలో నివాసముంటున్న సి.ప్రవీణ్ అనే అనుమానితుడితో వేలిముద్రలు సరిపోయింది. వెంటనే క్రైమ్ సిబ్బంది అక్కడికి చేరుకుని అతన్ని అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసులో నిందితుడి నుండి అపారన్నకు గురైన బంగారు వస్తువుల ఆస్తి రికవరీ చేశారు.

# అంకిత సంస్థ సేవలు అభినందనీయం





- విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి
- దౌల్తాబాద్ ఎస్సై రవి కుమార్ గౌడ్

**దౌల్తాబాద్ జులై 10(జనం సాక్షి):**
దౌల్తాబాద్ మండల కేద్రం లోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు కీట్స్ (బ్యాగ్‌లు, మ్యాట్‌లు, చెప్పులు) పంపిణీ చేస్తున్న అంకిత స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయమని, విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని, చిన్నప్పుడే లక్ష్యాలను ఎంచు కుని చదువుకోవాలని దౌలతాబాద్ మండల ఎస్సై రవికుమార్ గౌడ్ అన్నారు. అంకిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో దౌలతాబాద్ మండల పరిధిలోని తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు కిట్స్ (బ్యాగులు, మ్యాట్లు, చెప్పులు) పంపిణీ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి పాఠశాల దశలోనే క్రమశిక్ష నేర్చుకోవాలని సూచించారు. ఇంటి దగ్గర తల్లిదండ్రులను, పాఠశాల లో ఉపాధ్యాయులను గౌరవించడం నేర్చుకోవాలన్నారు. తల్లిదండ్రులు కష్టపడి మిమల్ని చదివిస్తున్నారని, మీరు ఉన్నతంగా చదివి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, గ్రామానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు.

పేద విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అంకిత సంస్థ బ్యాగులు, మ్యాట్ లు, చెప్పులు, పంపిణి చేయడం సంతోషకరమని అన్నారు. విద్యార్థులకు అందజేసిన కిట్స్ తీసుకొని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా అంకిత సంస్థ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ జిల్లా కోఆర్డినేటర్ ప్రకాష్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పరశురాం, సంస్థ ప్రతినిధులు పులిందర్ వెంకటయ్య, మాజీ ఎంపిటిసి మాజీ సర్పంచ్, పాఠశాల కమిటీ చైర్మన్ అరుణ తదితరులు పాల్గొన్నారు.

## వన మహోత్సవానికి మొక్కలు నాటేందుకు సిద్ధం చేసుకోవాలి : రంగారెడ్డి జిల్లా డిఆర్డివో అధికారి శ్రీలత.



**మొయినాబాద్,10(జనం సాక్షి):** వన మహోత్సవ కార్యక్రమానికి మొక్కలు నాటేందుకు నర్సరీలలో ఎదిగిన మొక్కలను జాగ్రత్తగా చూసుకోవాలని రంగారెడ్డి జిల్లా డిఆర్డివో అధికారి శ్రీలత, అడిషనల్ డీఆర్డివో జిల్లా అధికారి సుభాషిణిలు పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని కనకమామిడి నర్సరీ, వన పార్కును పరిశీలించారు. ఈ సందర్భంగా నర్సరీలో ఉన్న మొక్కలను పరిశీలించి వారు మాట్లాడుతూ ప్రభుత్వం వన మహోత్సవం కార్యక్రమం చేసేందుకు సిద్ధంగా ఉందని ఇందుకు అధికారులు నర్సరీల్లో ఉన్న మొక్కలను వన మహోత్సవం కార్యక్రమంలో నాటేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఉన్న నర్సరీల ఎదుగుదలను అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని ప్రభుత్వం సూచించిన వెంటనే మొక్కలు నాటే విధంగా ఉండాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి సంధ్య, అధికారులు పాల్గొన్నారు.

# జాతీయ కార్మికుల కోరికల దినోత్సవం

- స్కీమ్ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలి
- సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్

**చేవెళ్ల,జులై 10 (జనంసాక్షి) :** స్కీమ్ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ అన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆశా వర్కర్స్, సిఐటియు ఆధ్వర్యంలో కోరికల దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతూ... కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మూడవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత లేబర్ కోడ్స్ అమలు చేస్తున్నారని దాని ఫలితంగా కార్మికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ముఖ్యంగా స్కీం వర్కర్ల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడంలేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఈఎస్ఐ,పీఎఫ్ సౌకర్యం కల్పించాలని ప్రమాద బీమా కల్పించాలని అన్నారు. అదేవిధంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పోరేట్ మతోన్మాద విధానాలను అవలంబిస్తూ కార్మికుల సంక్షేమాన్ని విస్మరిస్తుందని అన్నారు.

రాబోయే రోజులలో స్కీం వర్కర్ల సమస్యలపై అనేకాందోళన పోరాటాలు నిర్వహిస్తామని నరేంద్ర మోడీ మెడలు వంచి స్కీం వర్గాల హక్కులు సాధిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు రాధ,సౌభాగ్య,ఆష వర్కర్స్ యూనియన్ చేవెళ్ల మండల అధ్యక్ష కార్యదర్శులు అన్నపూర్ణ, విజయలక్ష్మి, అంగన్వాడి టీచర్లు ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవ సమాధుల తోట అభివృద్ధి కొరకై ఎమ్మెల్యేను కలిసిన ఎల్లమ్మ బండ క్రైస్తవులు



**కూకట్ పల్లి జులై 10(జనంసాక్షి):**
ఎల్లమ్మబండకు చెందిన క్రైస్తవులు శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని వారి ఇంటి వద్ద కలిసి. ఎల్లమ్మబండలో గల సమాధుల తోట సమస్యలు తెలియజేయడం జరిగింది. అలాగే క్రైస్తవ సమాధుల తోట నూతన కమిటీ వేయబోతున్న విషయాన్ని తెలియజేశారు. సమాధుల తోటకు భవిష్యత్తులో జరగాల్సిన అభివృద్ధికి కొరకు కావలసిన నిధుల మంజూరుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నిక్ నార్, జాన్, భాస్కర్, జగదీష్, బుల్లెట్ రవి, చంద్రయ్య, సురేష్, మల్లేష్, దైవ సాహాయం(చిన్న), సిద్దయ్య, మీరయ్య, ప్రభాకర్, బాబు రావు తదితరులు పాల్గొన్నారు.

## రాచకొండ సిపిగా సుధీర్ బాబు




**మల్కాజిగిరి, జూలై 10 (జనంసాక్షి) :** రాచకొండ పోలీస్ కమిషనర్‌గా సుధీర్ బాబు నియమితులయ్యారు. నేరెడ్‌మెట్‌లోని రాచకొండ కమిషనర్ కార్యాలయంలో సుధీర్ బాబు రాచకొండ సిపిగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం, ఉన్నతాధికారులు నాపై ఉన్న నమ్మకంతో రెండవసారి రాచకొండ కమిషనర్‌గా నియమించడంతో వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా శాంతిభద్రతల పరిరక్షణ కోసం శక్తి వంచనా లేకుండా కృషి చేస్తానని, ఈ అవకాశాన్ని కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## డిప్యూటీ మేయర్‌ను కలిసిన తార్నాక వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు



**హైదరాబాద్ (జనంసాక్షి) :** తార్నాకలోని డిప్యూటీ మేయర్ క్యాంపు కార్యాలయంలో డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, ఐఎన్టీయూసీ రాష్ట్ర అధ్యక్షులు మోతె శోభన్ రెడ్డిలను మర్యాదపూర్వకంగా తార్నాక వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పలు అంశాలను వారి దృష్టికి తీసుకెళ్లారు. ప్రతీ వారం జరిగే మార్కెట్లలో ప్లాస్టిక్ కవర్లను ప్రోత్సహించకుండా ఉండాలని బయో వ్యర్థాలను కంపోస్ట్ చేయాలనీ, వీధి కుక్కల స్వైర విహారాల్ని కట్టడి చేయాలని, ఫుట్‌పాత్ నిర్మాణాల్ని చేపట్టాలనే తదితర సమస్యల పరిష్కారం కోసం వినతి అందించారు. త్వరితగతిన సంబంధిత మున్సిపల్ అధికారులు, సిబ్బంది స్పందించాలని డిప్యూటీ మేయర్ ఆదేశించడంతో అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

## అందమా.. బంధమా! మంచి ఆదరణ పొందాలి



**కీసర, జులై 10 (జనంసాక్షి) :** శ్రీ లక్ష్మీ బాలాజీ ఆర్ట్స్ క్రియేషన్స్ బ్యానర్ పై నిర్మిస్తున్న వెబ్ సినిమా అందమా.. బంధమా పార్ట్ 4 చిత్రానికి ముఖ్య అతిథులుగా పాల్గొని క్లాప్స్ కొట్టి షూటింగ్ నీ ప్రారంభించిన దమ్మాయిగూడ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు గుజ్జుక నర్మద పరుశురాం . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అందమా బంధమా చిత్రం విజయవంతంగా నిర్మించుకొని, ప్రజలలో మంచి ఆదరణ పొందాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హీరో పవన్, హీరోయిన్ లావణ్య , దర్శకుడు పవన్ తలారి, యూనిట్ సభ్యులు బన్నీ, ఝాన్సీ, సోమశేఖర్, రమ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ డైరీ బ్రాండ్ ఐటీసీ ఆశీర్వాద్ స్వాస్తి నెయ్యి విడుదల

**ఖైరతాబాద్, జూలై 10 (జనం సాక్షి) :** ఐటీసీ నుండి ప్రముఖ డైరీ బ్రాండ్ ఆశీర్వాద్ స్వాస్తి లోయర్ కొలె స్ట్రాల్ నెయ్యి విడుదల చేసింది. ఈ శ్రేణిలో మొద టగా ఆశీర్వాద్ స్వాస్తి నెయ్యి, ఆవు నెయ్యి సువాసన గొప్ప రుచిలో ఎలాంటి రాజీ లేకుం డా సాధారణ ఆశీర్వాద్ ఆవు నెయ్యి కంటే 90 శా తం తక్కువ కొలెస్ట్రాల్ ను అందిస్తోందని ఐటిసి డైరీ, బెవరేజెస్ విభాగ మార్కెటింగ్ హెడ్ అభిషేక్ మెహరోత్ర బుధవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆరోగ్యానికి సంబం ధించిన ఆందోళనలు, ప్రత్యేకించి కొలెస్ట్రాల్ కు చెందినవని, చాలామంది వినియోగదారులు కొలె స్ట్రాల్ కి భయపడి గణనీయంగా నెయ్యిని తగ్గిం చడానికి లేదా పూర్తిగా నెయ్యిని నెయ్యి ఆధారిత వంటకాలను తగ్గించారన్నారు. ఆశీర్వాద్ స్వాస్తి యొక్క కొత్త లోయర్ కొలెస్ట్రాల్ నెయ్యి వినియో గదారులు తమ ఆరోగ్య, ఫిట్ నెస్ లక్ష్యాలను పూర్తి చేస్తూనే తమకు ఇష్టమైన వంటకాలు తీసుకు నేలా చేస్తుందన్నారు.

# ఎన్‌ఆర్‌హెచ్‌ఎం స్కీంకు బడ్జెట్ పెంచాలి

**ఆశాలకు కనీస వేతనం రూ.26వేలు, పిఎఫ్, ఈఎస్ఐ చట్టబద్ధ సౌకర్యాలు కల్పించాలి : 'డిమాండ్స్ డే'లో పాల్గొన్న కార్మికులు**




**మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ కాప్రా, జూలై 10 (జనంసాక్షి) :** 2024 జూలై 10న దేశవ్యాప్తంగా అన్ని కేంద్రాల్లో "కోర్కెల దినం" కార్యక్రమంలో పాల్గొన్నారు. కుషాయిగూడ ప్రైమరీ హెల్త్ సెంటర్ వద్ద ఆశా వర్కర్లు డిమాండ్ డే నిర్వహించాను. ఈ ధర్నానుద్దేశించి ఎం.రేవతి కళ్యాణి మాట్లాడుతూ.. కేంద్రంలో బిజెపి పరిపాలించిన కాలం 2014 నుండి 2024 వరకు వైద్య రంగాన్ని పూర్తిస్థాయిలో ప్రైవేటీకరించడానికి ప్రయత్నించింది. వైద్య రంగానికి బడ్జెట్ పెంచకుండా, రాష్ట్రాలకు సరిపడా నిధులు విడుదల చేయకుండా అనేక ఇబ్బందులు పెట్టింది. వైద్యరంగం ఎన్‌ఆర్‌హెచ్‌ఎం స్కీమ్, గిరిజన ప్రాంతంలో 33 సంవత్సరాలు మైదాన ప్రాంతంలో 19 సంవత్సరాల నుండి ఆశాలు పని చేస్తున్నారు. పేద ప్రజలకు సేవలందిస్తున్న ఆశా కార్మికుల, సమస్యలు పరిష్కారం చేయకుండా కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని వివరించారు. కనీస వేతనాలు, పీఎఫ్, ఈఎస్ఐ అమలు చేయకుండా కేంద్రం మరోసారి 4 లేబర్ కోట్లను అమలు చేస్తామని ప్రకటించడం ఎన్నికల తర్వాత వారి కుటిల బుద్ధిని బయటపెట్టుకున్నట్టయ్యిందని విమర్శించారు సీఐటీయూ మేడ్చల్ జిల్లా కోశాధికారి ఉన్నికృష్ణ మాట్లాడుతూ.. కేంద్ర బిజెపి కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలంటే పోరాటాలను తీవ్రతరం చేయడం తప్ప మరో మార్గం లేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకురాలు రాధా, భవాని కవిత సేవత, లలిత, ప్రవీణ, విజయ, లహరి, ప్రసన్న, జ్యోతి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.






అంగన్వాడీ ఆధ్వర్యంలో 'డిమాండ్స్ డే'

అంగన్వాడి టీచర్లకు రిటైర్మెంట్ రెండు లక్షలు అయమ్మలకు లక్ష ఇవ్వాలి, అధికారుల వేధింపులు అరికట్టాలి,కలిసి వేతనం 26వేలు ఈఎస్ఐ, పీఎఫ్ రిటైర్మెంట్ పెన్షన్ కల్పించాలి. తెలంగాణ అంగనవాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి బి.శోభారాణి డిమాండ్ చేశారు. దేశవ్యాప్త కార్మికుల కోర్కెల దినం సందర్భంగా అల్వాల్ ప్రాజెక్టు ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించారు. చర్లపల్లి పారిశ్రామిక ప్రాంతంలో సిఐటియు ఆధ్వర్యంలో జులై 10డిమాండ్స్ డే నిర్వహించారు. చర్లపల్లి ఇండస్ట్రియల్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి జి.శ్రీనివాసులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు జె.వెంకటేష్, టీ.నరసింహ, ఆదాం, సంతోష్ మోయిన్ పాషా, ఆర్.శ్రీనివాస్, ఎస్.శివ, సోమాచారి, మన్మధరావు, విజయ్ కుమార్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# నిరాడంబరంగా ముజీబ్ జన్మదిన వేడుకలు

### పేదలకు అన్నదానం.. అనాథలకు చేయూత



**హైదరాబాద్ (జనంసాక్షి) :** టిఎన్జీవోస్ యూనియన్ కేంద్ర సంఘ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ఎం హుసేని ముజీబ్ 52వ జన్మదిన వేడుకలు కేంద్ర సంఘ కార్యాలయంలో కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా ఆధ్వర్యంలో ఎంఎన్‌జే క్యాన్సర్ ఆసుపత్రిలో అమ్మవారి ఆలయంలో పూజ కార్యక్రమం నిర్వహించిన తర్వాత పేదలకు అన్నదానం చేశారు. హజరత్ యూసుఫ్ బాబా దర్గాలో చాదర్ సమర్పించి పేదలకు అన్నదానం చేపట్టారు. అనంతరం డాన్ బాస్కో అనాథ శరణాలయంలో దైవ ప్రార్థన తర్వాత భోజనం ఏర్పాటుతో పాటు ఒక నెలకు సరిపడా నిత్యావసరాలు అందించారు. కార్యదర్శి కే.విక్రమ్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు, వివిధ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు, ప్రాథమిక సభ్యుల సమక్షంలో కేక్ కట్టింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు కేఆర్ రాజ్ కుమార్, బాల్‌రాజ్, ఉమర్ ఖాన్, కుర్రాడి శ్రీనివాస్, నరేష్ కుమార్, ఖలీద్ అహ్మద్, వైదీక్ శాస్త్ర, శ్రీధర్, సుజాత, గీత, మాజీ కార్యదర్శి జి.ప్రభాకర్, మాజీ సభ్యులు జానకి, కేంద్ర సంఘ నాయకులు పర్వతాలు, కొండల్ రెడ్డి, జిల్లా పిఆర్‌ఓ సయ్యద్ జహంగీర్, మొహమ్మద్ వహీద్, మహమ్మద్ ముస్తఫా షరీఫ్, మిత్రులు ఉస్మాని అలీ ఉస్మాని, రామకృష్ణారెడ్డి, రోహిత్, రాజేంద్రనగర్ జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులతో సుమారు 58 యూనిట్స్ అధ్యక్షులు, కార్యదర్శులు, ప్రాథమిక సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

## నార్సింగి పురపాలక సాధారణ కౌన్సిల్‌లో రూ.4.29 కోట్లతో అభివృద్ధి పనులకు ఆమోదం



**రాజేంద్రనగర్, జూలై 10(జనం సాక్షి) :** నార్సింగి పురపాలక సంఘం పరిధిలోని అన్ని వార్డులలో పార్టీలక తీతంగా అభివృద్ధి పనులు చేపడుతు న్నామని నార్సింగి పురపాలక చైర్‌పర్సన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ అన్నారు. బుధవారం ఆమె అధ్యక్షతన సాదారణ కౌన్సిల్ సమావేశం నిర్వహించి వివిధ అభివృద్ధి పనులకుగాను రూ.4.29 కోట్లతో అభివృద్ధి పనులకు ఆమోదించారు. అభివృద్ధి పనులుగా సిసి రోడ్డుకు రూ.0,60 కోట్లు, వైకుంఠధమం పనులకు రూ.0.20 కోట్లు, కాంపౌండ్ వాల్ పనులకు రూ.1,18 కోట్లు, వన మహోత్సవాలకు రూ.0.15 కోట్లు బోనాల ఉత్సవాలు రూ. 0.10 కోట్లు, జంక్షన్ డెవలప్మెంట్ పనులకు రూ.0.25 కోట్లు ఎలక్ట్రికల్ పనులకు రూ. 0.50 కోట్లు, కమ్యూనిటీ హాల్ పనులకు రూ.0.30 కోట్లు ఇతర అభివృద్ధి పనులకురూ. 1.01 కోట్లుగా ఆమోదించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ టి. ప్రవీణ్ కుమార్ రెడ్డి, వైస్ చైర్మన్ గోపాల విజయ్ కుమార్, కౌన్సిలర్‌లు, కో-ఆపషన్ సభ్యులు, అధికారులు ఎఇ. ఎస్ శ్రీనివాస్, మేనేజర్ యోగేష్, మహేందర్ నాయక్, ఎలక్ట్రికల్ ఎఇ సందీప్, హెచ్ఎండబ్ల్యూఎస్ అండ్ ఎస్‌బి జి.ఎం మహేందర్ నాయక్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## తార్నాక డివిజన్‌లో ప్రజాపాలన

**హైదరాబాద్ (జనంసాక్షి) :** తార్నాక డివిజన్‌లోని లాలాపేట వార్డ్ కార్యాలయంలో ఉదయం 10గంటల నుండి సాయంత్రం 4గంటలకు వార్డ్ అధికారులు అందుబాటులో ఉంటూ ప్రజా పాలనా కార్యక్రమంలో పాల్గొనున్నారు. డివిజన్ ప్రజలందరూ ఏవైనా సమస్యలు ఉంటే వచ్చి ఫిర్యాదు చేయగలరని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని విజ్ఞప్తిచేశారు. ప్రజలు అందించే ఫిర్యాదులకు అధికారులు స్పందించి పరిష్కరించాలని డిప్యూటీ మేయర్ ఆదేశించారు. ఇతర ఇబ్బందులున్నా, సమస్యలపై స్పందన లేకపోయినా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.

# భక్తిశ్రద్ధలతో భగవంతుని ప్రార్థించాలి





- మూడు రోజులపాటు ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు.
- మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పట్లోళ్ళ దీప నర్సింలు.

**తాండూరు జులై 10(జనంసాక్షి) :** భక్తిశ్రద్ధలతో భగవంతుని ప్రార్థించాలని అప్పుడే చేపట్టిన కార్యక్రమాల్లో విజయం సొంతమవుతుందని మున్సిపల్ వైస్ చైర్పర్సన్ పట్లోళ్ల దీప నర్సింహులు పేర్కొన్నారు.బుధవారం తాండూరు పట్టణంలోని 9వ వార్డ్ సాయిపూర్ వీరాశివాజి నగర్ కాలనీలో శ్రీ రాయికుంట కట్ట మైసమ్మ దేవాలయం పునర్నిర్మాణం సందర్భంగా మొదటి రోజు ఉదయం గోపూజ,అలయప్రవేశం, గణపతి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పట్లోళ్ల దీప నర్సింలు కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు ప్రతి ఒక్కరూ భక్తి భవాని అలవర్చుకోవాలని విజ్ఞప్తి చేశారు భక్తిలోనే ముక్తి లభిస్తుందని పేర్కొన్నారు. మూడు రోజులపాటు ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆలయ ప్రాంగణంలో ప్రతిరోజు భక్తిశ్రద్ధలతో భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు అదేవిధంగా ఆలయ ప్రాంగణంలో భక్తులను దృష్టిలో ఉంచుకొని అన్నదాన కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాలకు భక్తుల అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కోరారు. ఈ కార్యక్రమంలో సాయి పూర్ ప్రజలు, భక్తులు, ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ప్రపంచ జనాభా దినోత్సవ సందర్భంగా ర్యాలీ

- జులై 25 నుంచి ఆగస్టు 15 వరకు మెదడు మెదడు వాపు నియంత్రణ వ్యాక్సినేషన్
- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి పాల్వాన్ కుమార్



**వికారాబాద్ జిల్లా బ్యూరో (జనం సాక్షి):** ఈరోజు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పల్వాన్ కుమార్ ప్రోగ్రాం ఆఫీసర్స్ మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమీక్షా సమావేశంలో సీజనల్ డిసీజెస్ నియంత్రణకు తీసుకోవలసిన చర్యల గురించి వివరించడం జరిగింది. ముఖ్యంగా మలేరియా, డెంగ్యూ మరియు ఇతర అంటువ్యాధుల నియంత్రణకు ఫీవర్ సర్వే చేయడం ద్వారా జ్వరం తో బాధపడుతున్న వారిని గుర్తించి వారి రక్త పూతలు సేకరించి టి డైగ్నోస్టిక్స్ ల్యాబ్ ద్వారా నిర్ధారణ పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారణ ఐన వారికి తగు చికిత్స అందే విధంగా జాగ్రత్త పడడం చర్చించారు, దోమకాటుకు గురి కాకుండా ప్రజలకు అవగాహన కల్పించడం, ప్రతి ఆరోగ్య కేంద్రంలో లో రాపిడ్ రెస్పాన్స్ టీమ్ ను ఏర్పాటు చేయడం, అత్యవసర కేసులకు చికిత్స చేయడానికి సరిపడా బెడ్స్ రిసర్వ్ చేసుకోవడం, అన్ని పీహెచ్సీలలో ఆంటీ స్నేక్ వీనం వ్యాక్సిన్ అందుబాటులో ఉంచుకోవడం, తగినంత ఓ ఆర్ ఎస్ పాకెట్స్ నిల్వలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఉంచుకోవాలని ఆదేశించారు. వ్యాధుల నియంత్రణకు వివిధ శాఖల సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రస్తుతం చికిత్స పొందుతున్న అన్ని లెప్రసీ కేసులను ఆన్లైన్లో నమోదు చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా గర్భిణీలకు అన్ని రకాల సేవలు అందించి సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలని సూచించారు. రేపు జూలై 11న ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకొని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ర్యాలీలు నిర్వహించి కుటుంబ నియంత్రణ మరియు పిల్లల మధ్య ఎడం గురించి అవగాహన కల్పించాలని ఆదేశించారు మరియు అధిక బిపి, మధుమేహము మరియు మానసిక సమస్యలు ఉన్న వారిని గుర్తించి వారికి ఇంటి దగ్గరే మందులు అందే విధంగా జాగ్రత్తపడాలి. ప్రతి గురువారము పాఠశాలలలో ఐరన్ ఫోలిక్ మాత్రలు విద్యార్థుల చేత మింగించాలి. జులై 25 నుండి ఆగస్టు 15 వరకు పాఠశాల విద్యార్థులకు మరియు బడి బయట పిల్లలకు మెదడు వాపు వ్యాధి నియంత్రణకు ప్రత్యేక వ్యాక్సినేషన్ కార్యక్రమం జరుగుతుంది అందుకు సంబంధించిన యాక్షన్ ప్లాన్లను సిద్ధం చేసుకోవాలని మరియు ప్రస్తుతం జరుగుతున్న స్టాప్ డయేరియా క్యాంపియన్ లో ఓ ఆర్ ఎస్ మరియు జింక్ కార్నర్ పాయింట్ లను గుర్తించాలని, పాఠశాల మరియు రెసిడెన్షియల్ హాస్టల్లో విద్యార్థులకు పరిశుభ్రత మరియు హ్యాండ్ వాషింగ్ గురించి అవగాహన కలిగించాలని, పరిసరాలు, కిచెన్, భోజనశాల ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ రవీంద్ర యాదవ్, డాక్టర్ జీవరాజ్, డాక్టర్ సాయి బాబా మరియు జిల్లా పరిధిలోని అందరు వైద్యాధికారులు పాల్గొన్నారు

# మత్స్య కార్మికులను ప్రభుత్వం అన్ని రంగాలుగా ఆదుకోవాలి

**జిల్లా మత్స్య కార్మిక సహకార సంఘం అధ్యక్షుడు పి శ్రీధర్**




**మోమిన్ పేట జూలై 10 (జనం సాక్షి)** మత్స్యకారులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలి జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు పి శ్రీధర్ ప్రభుత్వాన్ని సూచించారు బుధవారం మత్స్య పారిశ్రామిక సహకార సంఘ ఆధ్వర్యంలో మోమిన్ పేట నంది వాగు ప్రాజెక్ట్ ఆవరణలో జాతీయ మత్స్య కార్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్య చేపల పెంపకం కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో జాతీయ మత్స్య రైతుల దినోత్సవం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికారాబాద్ జిల్లాలోని మత్స్య కార్మికులు వెనుకబడి ఉన్నారని వారందరినీ ఆదుకోవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారంటీలో మత్స్య కార్మికులకు ప్రాధాన్యత కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి జిల్లా మత్స్యశాఖ అధికారి ఎం సౌజన్యఉపాధ్యక్షులు అన్యం నరసింహులు డైరెక్టర్లు బోయిని రాజు బంటు పెంటయ్య మత్స్యశాఖ అధికారులు మణిందర్ మహేష్ ప్రశాంత్ రంజిత్ హనుమంతు నర్సింలు మత్స్యకారులు అంబదాస్ అంజన్న రాజు పాల్గొన్నారు



# 9వ వార్డులో రూ.50 లక్షలతో సిసి రోడ్డు పనులు

**రాజేంద్రనగర్, జూలై10(జనం సాక్షి) :** నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని చైర్పర్సన్ ఎం. నాగపూర్ణ శ్రీనివాస్ అన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో చైర్ పర్సన్ కమీషనర్ ప్రవీణ్ రెడ్డి , కౌన్సిలర్ కొల్లూరు లక్ష్మీ ప్రవళిక కిరణ్ తో కలిసి రూ. 50 లక్షల వ్యయంతో సీసీ రొడ్డు పనులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో డిఇ నరసింహారాజు, గండిపేట మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు క్యాతం అశోక్ యాదవ్, మాజీ వార్డ్ సభ్యుల వేణు గౌడ్ , మహేందర్ గౌడ్ , అఖిల్ , కళ్యాణ్, లల్లూ కాలనీ వాసులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుడికి సన్మానం



**దౌల్తాబాద్ జులై, 10(జనం సాక్షి):** మండలంలోని సురాయిపల్లి గ్రామ పంచాయతీ లోని సాల్లింపూర్ గ్రామంలో గల ప్రాథమికోన్నత పాఠశాలలో 11 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తూ ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుడు ఉస్మాన్ ని బుధవారం గ్రామస్తులు సన్మానించారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ ఉపాధ్యాయులు, ఉద్యోగులు తమ పనిపట్ల అంకితభావంతో పనిచేసినప్పుడు గుర్తింపు లభిస్తుందని తెలిపారు. ఇక్కడి నుండి బదిలీ అవుతున్న , ఉపాధ్యాయుడు ఉస్మాన్ కూడ అంకితభావంతో పనిచేశారని, మంచి ఉపాధ్యాయుడిగా మన్ననలు పొందారని గ్రామస్తులు అన్నారు. అలాగే అదే గ్రామాన్ని కీ నూతనంగా బదిలీ పై వచ్చిన ఉపాధ్యాయులు సుబాష్ రెడ్డిని రొయ్యల బాలరాజ్ ,రమేష్ అద్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించరు.ఈ కార్యక్రమం లో ఎం వీరేశం,ధొడ్లే హన్మత్తు ,సంజీవులు లక్ష్మమ్మ ,పెర్మల్,కనకప్ప,విష్ణు,యాదప్ప,ముద్దప్ప, విద్యార్థులు తదితరులు పాల్గొనరు.

## నేవీ పోలీస్‌కు ఎన్నికైన నవీన ఆదర్శ హైస్కూల్ విద్యార్థి అభితేజ గౌడ్




కొడంగల్ జులై 10(జనం సాక్షి): నేవీ పోలీస్‌కు ఎన్నికైన నవీన ఆదర్శ హైస్కూల్ విద్యార్థి అభితేజ గౌడ్‌ను వారి తల్లిదండ్రులను స్కూల్ యాజమాన్యం ఉపాధ్యాయుల బృందం నవిన ఆదర్శ స్కూల్ ఫౌండర్. డి వెంకటయ్య స్కూల్ ,ప్రిన్సిపాల్ డివి నరేష్ రాజ్, వైస్ ప్రిన్సిపాల్ డి.సంతోష ఘనంగా సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ నరేష్ మాట్లాడుతూ నవీన ఆదర్శ హైస్కూల్ లో ఎస్ఎస్ సి 2023 బ్యాచ్ చదివిన అభితేజ గౌడ్ 17 సంవత్సరాల వయసులోనే గవర్నమెంట్ జాబ్ సాధించిన అభితేజగౌడ్ ను విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని ఉన్నత చదువులు చదివి గవర్నమెంట్ జాబులు సాధించాలని తెలియజేశారు.తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురా వాలని అలాగే కష్టపడి చదివి అన్ని రంగంలో ముందుండాలని తెలియజేశారు.కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం. జనార్ధన్ ,మహేందర్, శకుంతల, సంగీత, మీరాజ్ బేగం, సనా బేగం, గౌసియా బేగం , ఫాతిమా నాజియా, అరుణ జ్యోతి, అరుణ, సంతోష్ పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పరిరక్షించాలి



**మల్కాజిగిరి, జులై 10 (జనంసాక్షి) :** పర్యావరణ పరి రక్షణ కోసం గత కొన్ని సంవత్సరాలుగా కృషి చేస్తున్న షేర్ అంబ్రేల్ల ఫౌండేషన్,ఐసేవ్ మై ఎర్త్ క్యాంపెయిన్ లో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నాగేంద్ర హై స్కూల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మల్కాజిగిరి ట్రాఫిక్ అదనపు సీఐ మల్లేష్,షేర్ యంబ్రేల్ల ఫౌండర్ విజయ అర్చన పాల్గొని విద్యార్థులకు పర్యావరణం మీద అవగాహన కల్పించి మొక్కలు నాటారు. కాలుష్యం బారీనా పడకుండా ప్లాస్టిక్ వాడకుండా మన ఆరోగ్యాలను రక్షించు కోవాలంటే ప్రతి ఒక్కరు విరివిరిగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు.అనంతరం ట్రాఫిక్ సిఐ మల్లేష్ మాట్లాడుతూ. విద్యార్థులందరికీ నిర్ణీత వయసు వచ్చాక, లైసెన్సు పొందిన తర్వాత మాత్రమే వాహనాలు నడపాలి లేనిచో వాహన యజమాని కూడా శిక్ష తప్పదని ట్రాఫిక్ నియమ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో నాగేంద్ర హై స్కూల్ చైర్మన్ మరియు ప్రిన్సిపాల్ కృష్ణ,ట్రాఫిక్ ఎస్ఐ వెంకట్రామిరెడ్డి, కాలనీ సెక్రటరీ రవీంద్రనాథ్, జాయింట్ సెక్రటరీ బద్రినాథ్, ఉపాధ్యాయులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## 24,150 రూపాయల విలువ గల పొగాకు సీజ్

**దౌల్తాబాద్ జులై 10(జనం సాక్షి):** దౌల్తాబాద్ మండలం లోని చంద్రకల్ గ్రామం లోని చెక్ పోస్ట్ దగ్గర బుధవారం రోజు దౌల్తాబాద్ ఎస్ఐ రవి గౌడ్ తన సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేస్తుండగా దౌల్తాబాద్ గ్రామానికి చెందిన దోరేపల్లి హరీష్ గౌడ్ తండ్రి వెంకటయ్య గౌడ్, నీలి వెంకటయ్య తండ్రి నారాయణ అనే ఇద్దరు వ్యక్తుల వద్ద 24150/- రూపాయల విలువ గల తెలంగాణలో నిషేధించబడిన పొగాకు ఉత్పత్తులను స్వాదీనం చేసుకొని ఎస్ఐ రవి గౌడ్ కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ రవి గౌడ్ మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రంలో తక్కువ ధరకు కొనుక్కొని వాటిని ఎక్కువ ధరకు అమ్ముకోవడానికి అని మోటార్ సైకిల్ లపై తీసుకొని అక్రమంగా తరలిస్తుండగా అట్టి పొగాకును ఉత్పత్తులను స్వాదీనం చేసుకుని ఇద్దరు వ్యక్తులపై దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని అన్నారు.



## ప్రజలు వైద్యుల సూచనలు, సలహాలు పాటించి పరిశుభ్రంగా ఉండాలి

- గ్రామాల్లో దోమల నివారణకు చర్యలు తీసుకోవాలి
- జిల్లా ఆరోగ్య వైద్యాధికారి ఉత్తర్వుల మేరకు చన్వెళ్లిలో శానిటేషన్

చేవెళ్ల,జులై 10 (జనంసాక్షి) గ్రామాల్లో దోమల నివారణకు ప్రజలు వైద్యుల సూచనలు, సలహాలు పాటించి ఆరోగ్యంగా ఉండాలని జిల్లా ఉప వైద్యాధికారి దామోదర్ అన్నారు. మంగళవారం పట్నం మహేందర్ రెడ్డి ఆసుపత్రిలో చన్వెల్లి గ్రామానికి చెందిన కుర్వ మణీశ్వర్ మరణం తెలిసిన వెంటనే జిల్లా ఆరోగ్య వైద్యాధికారి ఉత్తర్వుల మేరకు చేవెళ్ల డివిజన్లోని వైద్య సిబ్బంది మొత్తం కూడా చన్వెల్లీ గ్రామంలో ఇంటింటి సర్వే నిర్వహించి సైనిటేషన్ మేదర్సు యాంటీ లార్వర్ మెసెజ్ పరిశుభ్రత గురించి అందరికీ తెలియజేసి ఇంటింటి సర్వే నిర్వహించి ఫీవర్ కేసులు ఏమైనా ఉంటే గుర్తించి వారికి వైద్యం చేసి వారికి ఆరోగ్య విషయంగా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా చుట్టుపక్కల గ్రామాల్లో కూడా రేపు కూడా హౌస్ సర్వే మరియు శానిటేషన్ మెజర్స్ తీసుకుంటారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 100 ఇల్లు సర్వే నిర్వహించగా అందులో ఏడుగురికి జ్వరం ఉండగా క్యాంపు ద్వారా మందులు ఇచ్చి తగిన జాగ్రత్తలు సూచనలు ఇచ్చి వారికి ఆరోగ్య పరిరక్షణ గురించి వివరించామన్నారు. అదేవిధంగా సిహెచ్ వైద్యులు డాక్టర్ సోమశేఖర్ గౌడ్ కూడా సమాచారం ఇచ్చి



ఏదైనా ఫీవర్ కేసెస్ రాత్రిపూట వస్తే అడ్మిట్ చేసుకోమని వారికి తెలియజేశారు. గ్రామాల పట్ల గ్రామాల్లో ఉన్న ప్రజలకు అందరూ పరిశుభ్రంగా ఉండాలని మంచి కాల్చి విడబోసిని నీళ్లు తాగాలన్నారు. దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని, నీటి గుంటలో ఇవన్నీ నీరు నిలవకుండా చూసుకోవాలని ఆర్ఎంపీ వైద్యులు వారి స్థాయికి మించి వైద్యం చేయకూడదని ఇంజక్షన్ గాని సెలైన్ పెట్టకూడదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆలూరు ప్రాథమిక వైద్య కేంద్రం వైద్యులు డాక్టర్ రఘుబాబు, సిహెచ్ఓ గోపాల్ రెడ్డి, సుదర్శన్, ఆఫీసర్ బలరాం, వైద్యులు డాక్టర్ బాలకృష్ణ, డాక్టర్ అన్వర్, పద్మ, ఆశలు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కులను కాలరాస్తున్న లేబర్ కోడ్ బిల్లులను తక్షణమే రద్దు చేయాలి - సిఐటియు

**శేరిలింగంపల్లి, జులై 10 (జనంసాక్షి) :** కార్మిక హక్కులకు ఆటంకంగా మారి ఆ హక్కులను కాలరాస్తున్న నాలుగు లేబర్ కోడ్ బిల్లులను తక్షణమే రద్దు చేయాలని సిఐటియు శేరిలింగంపల్లి కన్వీనర్ కొంగరి కృష్ణ డిమాండ్ చేశారు. ఈ మేరకు శేరిలింగంపల్లి తహసిల్దార్ కార్యాలయంలో బుధవారం ఆయన ఓ వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కృష్ణ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కార్మికుల హక్కులను కాలరాసే విధంగా కేంద్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలో ఉండి కార్మికుల హక్కులను కాలరాసే విధంగా వాళ్ళు చట్టాలను అమల్లోకి తేవడం జరిగిందన్నారు. కార్మికులకు ఉద్యోగ భద్రత లేదని, కనీస వేతనాలు అందడం లేదని ఇందులో భాగంగానే సిఐటియు జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు శేరిలింగంపల్లి మండల డిప్యూటీ తాసిల్దార్ కు వినతిపత్రం అందజేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోర్టుల బిల్లులను తక్షణమే రద్దు చేయాలని, యుద్ధ ప్రాతిపదికన కనీస వేతనాలను అమలు చేయాలని కొంగరి కృష్ణ డిమాండ్ చేశారు. ప్రతి రంగంలోనూ ప్రైవేటీకరణను ప్రోత్సహించే కార్మికుల హక్కులను కాలరాస్తూ పెట్టుబడిదారీ వ్యవస్థను పెంచి పోషించేలా కేంద్ర ప్రభుత్వం దుర్మార్గమైన దోపిడి వ్యవస్థకు తెరతీసిందని, పేదోడిని దోచి పెద్దోడికి పెట్టు అనే సిద్ధాంతంతో ప్రస్తుత రాజకీయాలు ప్రభుత్వాలు మొనగాడను



సాగిస్తుండడం ఆందోళన కలిగించే విషయం అన్నారు. గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్న నిబంధన ఎక్కడ అమలు జరగడం లేదని, ఈ విషయంలో ఎవరిని తప్పు పట్టాలో అర్థం కావడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కోర్టులు ఇస్తున్న న్యాయ తీర్పులలో పస ఉండడం లేదా లేక ప్రభుత్వాలు న్యాయ వ్యవస్థను చులకన భావంతో చూస్తున్నాయా అనే విషయం ప్రస్తుతం లక్షణాలను ప్రశ్నగా మారిందని కొంగరి కృష్ణ వాపోయారు. ప్రభుత్వాల మెడలు వంచి కార్మికుల హక్కుల కోసం సిఐటియు అలుపెరుగని పోరాటం చేస్తుందని, అవసరమైతే కోట్లాదిమంది కార్మికులతో కలిసి దేశవ్యాప్త ఉద్యమానికి ఊపిరిలూదుతుందని కృష్ణ స్పష్టం చేశారు.

## ఘనంగా పోచమ్మ విగ్రహా ప్రతిష్ట

### వైభవనంగా ఊరేగింపు నిర్వహించిన గ్రామస్తులు

**చేవెళ్ల,జులై 10 (జనంసాక్షి) :** మండల కేంద్రంలోని చంద్రారెడ్డి నగర్ లో పోచమ్మ ఆలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ ఘనంగా నిర్వహించారు. డప్పు దర్వులతో అమ్మవారి ఆలయం వరకు ఊరేగింపుగా వెళ్ళారు. వారి వెంట మాజీ సర్పంచ్ బండారి శైలజా ఆగిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, గ్రామస్తులు, మహిళలు ఆలయానికి చేరుకుని అమ్మవారికి మంగళహారతులు, నైవేద్యాలు సమర్పించారు. అనంతరం అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం పోచమ్మ సన్నిధిలో కలశపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.



## పోలీస్ హౌసింగ్ సొసైటీ చైర్మన్‌గా గురునాథ్ రెడ్డి

### సీఎం రేవంత్‌కు కొడంగల్ ప్రజల కృతజ్ఞతలు

కొడంగల్ జులై 10 (జనం సాక్షి ): తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ సొసైటీ చైర్మన్ గా మాజీ ఎమ్మెల్యే గురునాథ్ రెడ్డి బుధవారం పదవి బాధ్యతలు చేపట్టారు ఈ సందర్భంగా ఆయనరాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ సందర్భంగా కొడంగల్ పట్టణ చౌరస్తాలో ప్రజలు బానసంచలు పేల్చి మిఠాయిలు పంచుకున్నారు కొడంగల్ ప్రాంతానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమూచిత స్థానం కల్పించినందుకు ప్రత్యేక ధన్యవాదములు తెలియ తెలియజేశారు అనంతరం స్థానిక చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు



## అభయాంజనేయ స్వామి దేవాలయంకై ఎమ్మెల్యే అరికపూడి లక్ష రూపాయల వితరణ

**శేరిలింగంపల్లి, జూలై 10 (జనంసాక్షి) :** మాదాపూర్ డివిజన్ పరిధి సుభాష్ చంద్రబోస్ నగర్ లో గల శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం విస్తరణకై శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ బుధవారం లక్ష రూపాయల విరాళాన్ని అందజేశారు. సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ విస్తరణ కోసం కొంత తల సేకరణ అవసరం ఉందని, దానిని కొనుగోలు చేయడానికి కావలసిన మొత్తానికి భక్తులు, శేరిలింగంపల్లి ప్రజలు ముందుకు వచ్చి తోచిన సహకారం అందించాలని ఆయన పిలుపునిచ్చారు. హనుమంతు బాధ్యతగా ముందుగా లక్ష రూపాయల విరాళాన్ని ప్రకటిస్తున్నానని... ప్రతి వ్యక్తి ఆధ్యాత్మిక చింతల తోనే తన సత్ప్రవర్తనను, ప్రశాంతమైన జీవితాన్ని కొనసాగించగలరని ఎమ్మెల్యే భీమాను వ్యక్తంచేశారు. శ్రీ అభయాంజనేయస్వామి దేవాలయ నిర్మాణానికి తనను కూడా భాగస్వామిని చేయడం, పరోక్షంగా సేవ చేసుకునే భాగ్యం కల్పించ



డం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. వీలైనంత త్వరగా ఆలయ నిర్మాణం పనులు, విస్తరణ పనులను పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తేవడం ద్వారా స్వామివారి కృపకు పాత్రులు కావలసిన అవసరాన్ని ఆయన ఎత్తిచూపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు అంకారావు, నరసింహా, రామకృష్ణ, స్థానిక భక్తులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్స్ డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి

**మర్పల్లి జూలై 10 (జనంసాక్షి)** ఆశా లకు గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం మండల తహసిల్దార్ గణేష్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ ఆశలను కార్మికులను గుర్తించి కనీస వేతనం 26,000/- వేలు ఇవ్వాలన్నారు. 10000/- పింఛన్ సౌకర్యం కల్పించాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ 4 కోడ్ రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో విజయలక్ష్మి, నీలమ్మ, లావణ్య, స్వరూప, పద్మ, మంజుల, మధులత, పోచమ్మ, మమతా, తదితరులు పాల్గొన్నారు.



## ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

**కుల్కచర్ల, జులై 10,( జనం సాక్షి):** ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ ఆదేశాల మేరకు బుధవారం కుల్కచర్ల మండల ఎమ్మార్వో కార్యాలయం ముందు ఆశ కార్యకర్తలు నిరసన తెలిపి, ఎమ్మార్వో మురళీధర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కారం చేయకుండా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆవేదనకు గురయ్యారు. ఆశ వర్కర్లను ప్రైవేటీకరణ చేయవద్దనీ, ఆశలకు నష్టం కలిగించే ఎగ్జామ్స్ రద్దు చేయాలని కోరారు. కార్మికుల గుర్తించి కనీస వేతనం రూ. 26,000 తోపాటు పిఎఫ్, ఈఎస్ఐ తదితర చట్టబద్ర సౌకర్యాలు కల్పించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని మనవి చేశారు. ఎన్ హెచ్ఎం స్కీంకు బడ్జెట్ పెంచాలని ఈ సందర్భం వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు సునీత, లావణ్య, రాధా, సుజాత, స్వరూప, పద్మ, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.



# కాంట్రాక్ట్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలి: సిఐటియు

**మల్కాజిగిరి,జులై 10 (జనంసాక్షి)**
కేంద్రం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని కార్మికుల కనీస వేతనం 26,000 ఇవ్వాలని సిఐటియు మండల కార్యదర్శి బంగారు నర్సింగరావు డిమాండ్ చేశారు.కార్మికుల కోరికల దినోత్సవ సందర్భంగా మల్కాజిగిరి సిఐటియు కార్యాలయం నుండి 300 మంది కార్మికులతో కలిసి జిహెచ్ఎంసి మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం సర్కిల్ కార్యాలయం ముందు బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కాంట్రాక్ట్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని,కాంట్రాక్ట్ కార్మికులందరికీ ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించి కార్మికులందరికీ రిటైర్మెంట్ బెనిఫిట్ ఇచ్చి కారుణ్య నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షురాలు హేమలత మాట్లాడుతూ.ఆశా వర్కర్లకు నష్టం కలిగించే పరీక్షలను ను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంభరించుకోవాలని, ఆశ వర్కర్లకు పే కమిషన్ ఏర్పాటు చేయాలని, గౌరవ వేతనం కాకుండా కనీస వేతనం




నిర్ణయించి అమలు చేయాలన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాన్ని 26 వేలకు పెంచిఅమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో హేమలత, సుమలత,వసంత,కోమలత, మంజుల, సంతోష, వైజయంతి, చంద్రకాంత, రాధ, సుజాత, ఎర్రోళ్ల సుమిత్ర, నాగమణి, రేఖ, కవిత,మీన, నాగరాజు,మొగిలి,అంజయ్య, అనురాధ, యాదగిరి, సరోజ, సాయి, విజయ్ కుమార్,సూర్య కుమార్, ప్రమోద దాస్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి టీచర్లకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలి

### జీవో నెంబర్ 10ని రద్దు చేయాలి

**కొడంగల్ జులై 10(జనం సాక్షి):** జులై 10 వ తేదిన డిమాండ్స్ డే సందర్భంగా అంగన్వాడి టీచర్లకు కనీస వేతన 26 వేల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వ ఉద్యోగులకు గుర్తించాలని పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని జీవో నెంబర్ 10 ని వెంటనే రద్దు చేయాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ రెండు లక్షల రూపాయలు ఇవ్వాలని హెల్పర్లకు లక్ష రూపాయలు ఇవ్వాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బుస్స చంద్రయ్య అన్నారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చేటటువంటి జీతాలలో సగము నెల నెలకు పెన్షన్ ఇవ్వాలని రిటైర్మెంట్ అయినటువంటి వాళ్లకు కేంద్ర ప్రభుత్వము ఐసిడిఎస్ సమస్త గతం చేయాలని అంగన్వాడిలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ప్రతి కార్మికుని కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి డిమాండ్ చేశారు.ప్రతి సంవత్సరము జులై 10 వ తేదిన కోరికల దినం కావున సిఐటియు



ఆధ్వర్యంలో వారి కోరికలు నెరవేరచాలని దుద్యాల తాసిల్దార్ ఆఫీసులో ధరణి ఆపరేటర్ నరేష్ కు రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బుస్స చంద్రయ్య అంగన్వాడి టీచర్లు కొడంగల్ ప్రాజెక్ట్ తాలూకా సెక్రెటరీ నవనీత, వెంకటమ్మ ,రెహనా బేగం, రత్నబాయి ,యాదమ్మ, రాజేశ్వరి ,హెల్పర్లు జ్యోతి, సావిత్ర ,నరసమ్మ, ఆనందమ్మ ,సుశీలమ్మ పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి పథకంతో నిరుపేదలందరికీ కార్పొరేట్ వైద్యం

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మన్నె శంకర్ యాదవ్

**మోమిన్ పేట జులై 10 (జనం సాక్షి) :**
ముఖ్యమంత్రి సహాయ నిధి పథకంతో నిరుపేద ప్రజలందరూ కార్పొరేట్ వైద్యం అందే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆధ్వర్యంలో ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మన్నె శంకర్ యాదవ్ పేర్కొన్నారు బుధవారం మోమిన్ పేట మండల కేంద్రంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను 5 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మరుక్షణమే ఆరు గ్యారెంటీ పథకాల్లో భాగంగా ఆరోగ్యశ్రీ మహిళలకు ఉచిత ప్రయాణం 500 కే వంట గ్యాస్ గృహలక్ష్మి రైతు రుణమాఫీ ఆగస్టు నెల నుండి ప్రారంభమవుతాయని ఆయన అన్నారు ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని నెరవేర్చి తీరుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు త్వరలో ఇల్లు లేని నిరుపేదలందరికీ గృహ నిర్మాణం కోసం ఐదు లక్షల



రూపాయలు మంజూరు చేస్తామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యుడు బౌద్ధాత్ పటేల్ జిల్లా నాయకులు మహేందర్ రెడ్డి సురేందర్ ప్రతాపరెడ్డి శ్రీనివాస్ రెడ్డి సుభాష్ గౌడ్ బాల్ రెడ్డి గాండ్ల శ్రీనివాస్ గౌడ్ ఎజాజ్ భాష సిద్ధూ బాబా వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

# కేశంపేట నూతన ఎస్సైగా రాజ్ కుమార్.




**కేశంపేట్ , జులై 10 ( జనం సాక్షి ) :**
మండల నూతన ఎస్సైగా టి. రాజ్ కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహించిన కుప్పగిరి లింగం కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ కు బదిలీపై వెళ్లారు. శంషాబాద్ పోలీస్ స్టేషన్ నుండి రాజ్ కుమార్ బదిలీపై ఇక్కడికి వచ్చారు. మండలంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం కృషి చేస్తానని ఎస్సై తెలిపారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సైని రాజకీయ పార్టీల , యువజన సంఘాల నాయకులు సన్మానించారు.

# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి బలైన మేక



**కొడంగల్ రూరల్ (జనం సాక్షి) :** కొడంగల్ సమీపంలో గల హుస్సేన్పూర్ గ్రామంలో ఉన్న ట్రాన్స్ఫారంకి కింద ఉన్నటు వైరు షాక్ కొడుతుంది అని గ్రామస్తులు ఎన్నిసార్లు విద్యుత్ అధికారులకు మొరపెట్టుకున్న దానిని రిపేరు చెయ్యలేదు అందువల్ల ఒక మేక చనిపోయినది హుస్సేన్పూర్ గ్రామ బీద రైతు బీరప్ప బాధతో విద్యుత్తు అధికారుల పైన కోపం వెళ్లగక్కుతున్నారు అధికారులు స్పందించి సహాయం చేయాలని కోరుతున్నారు

# డీఎస్సీ ని వెంటనే వాయిదా వేయాలి

### బిఆర్ఎస్ పార్టీ చౌదర్పల్లి గ్రామ శాఖ అధ్యక్షులు ఎండి షమీం

**ఇబ్రహీంపట్నం, జులై 10(జనం సాక్షి) :**



డీఎస్సీ ని వెంటనే వాయిదా వేయాలని బిఆర్ఎస్ పార్టీ చౌదర్పల్లి గ్రామ శాఖ అధ్యక్షులు ఎండి షమీం అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 7 నెలలు కావస్తున్నా నిరుద్యోగుల ఆకాంక్షలు నెరవేరలేదని విమర్శించారు. డీఎస్సీని మూడు నెలలు వాయిదా వేయాలని నిరుద్యోగులు కొట్లాడుతుంటే పోలీసులతో ఎక్కడికక్కడ అరెస్ట్ చేయిస్తున్నారని మండిపడ్డారు. మెగా డీఎస్సీ వేస్తామని గతంలో ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేదని..కనీసం వాయిదా చేయమని అడిగినా పట్టించు కోవడం లేదని ఫైర్ అయ్యారు.టెట్ కు, డీఎస్సీకి మధ్యలో కనీసం 30 రోజులు గ్యాప్ కూడా లేదని..టెట్ నార్మలైజేషన్ చేయకుండా ఎగ్జామ్ ఎలా పెడుతారో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. డీఎస్సీ ఎగ్జామ్ రాసే వాళ్లల్లో గ్రూప్స్ ఎగ్జామ్స్ రాసే వాళ్లు కూడా ఉన్నారని.. ముఖ్యమంత్రి చొరవ చూపి డీఎస్సీని వాయిదా వేయాలని కోరారు.

# హనుమాన్ ఆలయ నిర్మాణానికి తమ వంతు కృషి

### మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పట్లోళ్ల దీప నర్సింహులు.



**తాండూరు జులై 10(జనంసాక్షి)** :హనుమాన్ ఆలయ నిర్మాణానికి తమ వంతు కృషి చేస్తామని మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పట్లోళ్ల దీప నర్సింహులు పేర్కొన్నారు. బుధవారం తాండూరు మండలం అంతారం గ్రామంలో హనుమాన్ దేవాలయం నిర్మాణం కొరకు మున్సిపల్ వైస్ చైర్ పర్సన్.పట్లోళ్ల దీప నర్సింలు రూ. 1లక్ష పద ఆరు రూపాయలు తమవంతుగా అంతారం గ్రామ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్ పర్సన్.పట్లోళ్ల దీప నర్సింలు మాట్లాడుతూ ఆలయ నిర్మాణం లో భాగంగా తమను భాగ్య సామ్యం కల్పించినందుకు గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. హనుమాన్ జి ఆశీస్సులతో సర్వం సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పట్లోళ్ళ నర్సింలు,మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ వడ్డె శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ శాంతు, గ్రామ యువకులు తదితరులు ఉన్నారు.

# ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులుగా కే రామస్వామి, ప్రధాన కార్యదర్శిగా పానుగంటి పర్వతాలు ఏకగ్రీవం

**శంషాబాద్, జులై 10 (జనంసాక్షి) :**





ఏఐటీయూసీ జిల్లా నిర్మాణ కౌన్సిల్ సమావేశం మంగళవారం శంషాబాద్ లో జరిగింది. నిర్మాణ కౌన్సిల్ సమావేశంలో సభ్యులు ఏకగ్రీవంగా 65 మంది సభ్యులతో కూడిన జిల్లా నూతన కౌన్సిల్ను 21 మంది కార్యవర్గాన్ని 13 మంది ఆఫీస్ బేరర్స్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కే రామస్వామి, ప్రధాన కార్యదర్శిగా పానుగంటి పర్వతాలు ఎన్నికయ్యారు. జిల్లా ఉపాధ్యక్షులుగా టి నరసింహారెడ్డి, హరి సింగ్ నాయక్ ,వెంకన్న రంగారెడ్డి, ఎం శ్రీను నాయక్, కార్యదర్శులుగా వనంపల్లి జైపాల్ రెడ్డి, దత్తు నాయక్, వడ్ల సత్యనారాయణ, కే చందు యాదవ్, ఎస్ మల్లేష్ ని నిర్మాణ కౌన్సిల్ ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ బాలరాజు ప్రకటనలో తెలిపారు.

# ప్రమాదవశాత్తు కార్మికుడు మృతి

### తీవ్ర గాయాలైన మరో వ్యక్తిని ప్రైవేట్ ఆస్పత్రికి తరలింపు

### మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని కుటుంబ సభ్యుల డిమాండ్



**నందిగామ :**కంపెనీలో పనికి వెళ్లి ప్రాణాలు కోల్పోయిన సంఘటన నందిగామ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే పెంజర్ల గ్రామానికి చెందిన రవిచంద్ర(20) మేక కూడా నాట్కో ఫార్మా కంపెనీలో విధులు నిర్వహిస్తున్న సమయంలో లిఫ్ట్ మెకానిక్ చేస్తున్న తరుణంలో లిఫ్ట్ లాక్ పడకపోవడంతో పక్కనే ఉన్న రవి మీద పడడంతో రవి అక్కడికక్కడే మృతి చెందాడు. పక్కనే ఉన్న మహేష్ అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి ప్రస్తుతం హైదారాబాద్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఘటనపై పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయినట్టు సమాచారం. ఎక్కడో ఒకచోట తరచూ పరిశ్రమలలో ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. కార్మిక చట్టాలు కఠినంగా అమలు చేయాలని, మృతి చెందిన రవిచంద్ర కుటుంబానికి న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.